



కడియపులంకలోని సత్యదేవ(చంటి) నర్సరీలో పూలతో నూతన ఏడాదికి స్వాగతం

వేటకు మేట


పాతకోట వద్ద గోదావరికి అడ్డుగా ఇసుక ర్యాంపు నిర్వాహకులు వేసిన మేట

కోటిపల్లిలో ఇసుక తరలింపునకు సిద్ధమైన ర్యాంపు
ఎన్‌జిటి ఆదేశాలు బేఖాతరు
ఆందోళన చెందుతున్న మత్స్యకారులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కోటిపల్లి పాతకోట వద్ద గల ఇసుక ను తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు లేకుండా గోదావరికి అడ్డుకట్ట వేయడంతో వారి జీవనోపాధి ప్రశ్నార్ధకంగా మారింది. దీంతో కొద్ది రోజులుగా వారు ఆందోళన చెందుతూ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. అయినా ఫలితం లేదని ఆవేదన చెందుతున్నారు. వివరాలు పరిశీలిస్తే కోటిపల్లి చెంతగల పాతకోట గ్రామ సరిహద్దులో అధిక మొత్తంలో ఇసుక నిల్వ ఉంది. దీనిని జయప్రకాశ్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ సాండ్ పాలసీ 2021-22 గ్రూపు వారు కోట గ్రామంలో గల శ్రీకృష్ణ గోదావరి అల్లుస్ శాండ్ బోర్డ్ మాన్ వర్కర్స్ లేబర్ కాంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కు ర్యాంపు వేసుకునే ఇసుక తరలించేందుకు అనుమతులు ఇచ్చారు. 2019లో న్యూ మైనింగ్ పాలసీ ప్రకారం కోటిపల్లి వరకు ఇసుక తవ్వకాలు ఆధునిక యంత్రాలు ఉపయోగించకుండా మనుషులతోనే కొనసాగించాలని నిబంధనలను విధించింది. 2020లో మత్స్యకార నాయకులు దోమ ఆదినారాయణ ఆధ్వర్యంలో చెన్నైలో నేషనల్ ట్రిబ్యునల్ కోర్టు(ఎన్‌జిటి)లో పిటిషన్ వేశారు. దీనిపై కోర్టు కోటిపల్లి నుంచి యానాం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో ఎటువంటి తవ్వకాలు చేపట్టవద్దని ఇసుక తవ్వకాలు వల్ల నది పరివాహక ప్రాంతం దెబ్బతిని వరదలు వచ్చే ప్రమాదం ఉందని తీర్పు చెప్పింది. అప్పటి నుంచి ఇసుక ర్యాంపులు బహిరంగ వేలంలో కోటిపల్లి మసకపల్లి రాంపులకు అధికారులు వేలం వేయకుండా నిలిపివేశారు ప్రస్తుతం 2022 శాండ్ పాలసీ ప్రకారం జెపి గ్రూపునకు తవ్వకాలకు అనుమతులు ఇవ్వడంతో వారు కోటిపల్లి, పాతకోట మధ్య గోదావరికి సుమారు 2 కి.మీ మేర అడ్డుకట్ట వేశారు. మధ్యలో మూడు తోరలు వేసి కొద్దిపాటి నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసినా సుమారు 8వేల మంది మత్స్యకారులు వేటపై జీవిస్తున్న వారు తమ పడవలు వెళ్లేందుకు లేకుండా అడ్డుకట్ట వేశారు. నేషనల్ ట్రిబ్యునల్ కోర్టు ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ సారథ్యంలో ఒక కమిటీ వేసి ఇక్కడ ఎటువంటి తవ్వకాల్లో జరగకుండా చూడాల్సి ఉంది. అయితే ఇంత జరుగుతున్నా జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లెక్కచేయకుండా గోదావరికు అడ్డుకట్ట వేసి ఇసుక ర్యాంపు ప్రారంభం కానున్న నేపథ్యంలో మత్స్యకారులు దీనిని నిలిపి వేసేందుకు గోదావరి అడ్డుకట్ట తొలగించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఒకవైపు జెపి గ్రూపు తవ్వకాలకు రంగం సిద్ధం చేస్తుండగా మరోవైపు దాన్ని అడ్డుకునేందుకు మత్స్యకారులు సన్నద్ధమవుతున్నారు. తమ జీవనోపాధిని కాపాడాలని ర్యాంపును తొలగించేందుకు అధికారులు, నాయకులు తమకు సహకరించాలని మత్స్యకారులు కోరుతున్నారు, లేకుంటే ఏ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకునే అవకాశం ఉంది. ఎన్‌జిటి కోర్టు చెన్నై ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలని కోటిపల్లి పరివాహ ప్రాంతం మత్స్యకారులతోపాటు పలు ప్రజా సంఘా ల నాయకులు ప్రజాస్వామ్యవాదులు అధికారులను కోరుతున్నారు.


పాతకోట వద్ద ఇసుక ర్యాంపును ఏర్పాటు చేస్తున్న దృశ్యం


బాట ఏర్పాటు చేసిన దృశ్యం

ప్రభుత్వాధికారులు వాస్తవాలు గ్రహించాలి



కోటిపల్లి ఇసుక ర్యాంపు వద్ద అధికారులు వాస్తవాలు పరిశీలించాలి. గోదావరికి అడ్డుకట్ట వేయడంతో పడవలపై వేట సాగించడం కుదరదు. కూళ్ల నుంచి యానాం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో సుమారు 8 వేల మంది వేటపైన ఆధారపడి జీవిస్తున్నారు. గోదావరి అడ్డుకట్ట తొలగించి తమను ఆదుకోవాలని కోరుతున్నాం.

-మల్లాడి పెద్దకాసు. కోటిపల్లి మత్స్యకారుడు

వేట లేకపోతే ఇంట్లో గడవదు



పది రోజులుగా వేటకు వెళ్లలేక పోవడంతో ఇల్లు గడవడం కష్టంగా ఉంది. గోదావరికి అడ్డుకట్ట వేయడంతో మత్స్యకారులు పడవలన్నీ యానాం వైపు వెళ్లే పరిస్థితి లేదు. వేట లేకపోతే తాము బతకడం కష్టమవుతుంది. కాంట్రాక్టర్లు ఇసుక కోసం తమ బతుకులపై చెలగాటమాడటం తగదు.

-పాలెపు శ్రీరాములు, సంఘం నాయకులు, కోటిపల్లి

అక్రమ ఇసుక ర్యాంపు తొలగించాలి



కోటిపల్లి-పాతకోట మధ్య వేసిన ఇసుక ర్యాంప్ తొలగించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం. 18 వేల మంది వరకు మత్స్యకారులు వేటే జీవనో పాధి. గోదావరికి అడ్డుకట్ట వేసి వారి జీవనో పాధికి ఆటంకం కలిగించారు. కోర్టు ఆదేశాలు లెక్కచేయడం లేదు. అక్రమ ఇసుక ర్యాంపు తొలగించకపోతే ఇసుక రవాణా అడ్డుకుంటాం.

–కర్రి చిట్టిబాబు, మత్స్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు



అమలాపురంలో మాట్లాడుతున్న నర్సింగరావు, బేబీ రాణి, పాల్గొన్న నాయకులు

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపు

సిఐటియు ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు బేబి రాణి, రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగరావు

ప్రజాశక్తి -అమలాపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు రాబోయే రోజుల్లో కార్మిక పోరాటాలను ఉధృతం చేస్తామని సిఐటియు ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు జి.బేబి రాణి, రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. నర్సింగరావు అన్నారు. జనవరి 2న భీమవరంలో నిర్వహించబోయే ఉద్యోగ, కార్మిక మహా ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ గత నెల 28న శ్రీకాకుళం జిల్లా హిందూ పురం నుంచి కార్మిక చైతన్యయాత్ర ప్రారంభమైంది. ఈ యాత్ర వివిధ జిల్లాల మీదుగా శనివారం కాకినాడ జిల్లా నుంచి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురానికి చేరుకుంది. స్థానిక గడియారం స్తంభం వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ అధ్యక్షతన సిఐటియు నాయకులు, కార్యకర్తలు యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం అమలాపురం గడియార స్తంభం సెంటర్లో నిర్వహించిన సిఐటియు సభను ఉద్దేశించి జి.బేబి రాణి, సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ సిఐటియు నాయకులు, కార్యకర్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో షెడ్యూల్ కార్మికుల వేతనాలను సవరించేందుకు కనీసం కనీస వేతన సలహా కమిటీని సైతం ఏర్పాటు చేయలేదన్నారు. ఇది ప్రభుత్వానికి ఏ మాత్రం భారమయ్యేది కాక పోయినా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. తద్వారా ప్రయివేటు సంస్థల యాజమన్యాలు కనీస వేతనాలను నామమాత్రంగా ఇస్తున్నారని వారు చెప్పారు. చిత్తూరు జిల్లా నుంచి పది కి.మీ అవతలున్న కర్నాటక, తమిళనాడుల్లో గార్మంట్ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు నెలకు వేతనం రూ.13500 నుంచి రూ.14000 వరకు వస్తోందన్నారు. అదే ఎపి పరిశ్రమల్లో కేవలం రూ.6 వేలు, రూ.7 వేలు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని చెప్పారు. ఈ విషయాన్ని వైసిపి అధికారంలోకి వచ్చి తొలినాళ్లలో సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇప్పటి వరకు కనీస వేతన సలహా కమిటీని ఏర్పాటు చేయలేదన్నారు. కేంద్రం కార్మిక చట్టాల న్నింటినీ రద్దు చేసి లేబర్ కోడ్స్‌గా మారు స్తోందన్నారు. దీంతో రక్షణగానున్న అనేక కార్మిక చట్టాలు పోనున్నాయన్నారు. ప్రభు త్వాలు అను సరిస్తున్న కార్మిక వ్యతిరేక విధా నాలపై పోరా టాలు చేస్తామన్నారు. సభను జిల్లా కార్యదర్శి బల రాం ముగించారు. అనంతరం యాత్ర మండపేట బయలుదేరింది. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కారెం వెంకటే శ్వరరావు, కెవిపిఎస్ నాయకులు వసంతకుమార్, సిఐటియు నాయకులు బేబి గంగారత్నం, రత్న కుమారి, నిమ్మకాయల వెంకటేష తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపునకు నిరసన

ప్రజాశక్తి - అమలాపురం

సామాజిక పింఛన్లు తొలగిస్తూ ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేవారు. శనివారం ఆ పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు పిలుపు మేరకు నియోజకవర్గంలోని ఉప్పలగుప్తం, అల్లవరం, అమలాపురం రూరల్ , అమలాపురం పట్టణం మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం జనసైనికులు నిరసన తెలిపారు. అనంతరం ప్రభుత్వ అధికారులకు విజ్ఞాపన పత్రం అందశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ రాష్ట్ర జిల్లానాయకులు తదితరులు పాల్గొన్నారు.

పునరుద్ధరించాలని డిమాండ్

ఉప్పలగుప్తం తొలగించిన పింఛ న్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టి ఇన్‌ఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో శనివారం ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. పింఛన్ ల తొలగింపుపై ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలన్న డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడిఒ కార్యాలయంలో అందజేశారు. పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాలి: కలెక్టర్

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి - అమలాపురం

నూ తనంగా ఏర్పడిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వచ్చే ఏడాది అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ హిమాన్షు శుక్లా 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడచిన 2022 సంవత్సరానికి వీడ్కోలు పడుకుతూ 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కొత్త ఏడాది లో మరింత ఉత్తేజం, ఉత్సాహంతో ముందుకు సాగాలని జిల్లా ప్రజలను కోరారు. నూతనంగా గత ఏప్రిల్‌లో ఉగాది సందర్భంగా ఏర్పడిన కొత్త జిల్లాలో 2022-23 ఆర్థిక సంవ త్సరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పటిష్టంగా అమలు పరిచి జిల్లాను అన్ని రంగాలలో ప్రగతి పథంలో పయనించిందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పక్కాగా అమలు పరుస్తూ పథక ఆశయాలతోపాటు అర్హులందరికీ సంక్షేమ ఫలాలు సకాలంలో అందించే దిశగా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు ఎప్పటి కప్పుడు తీసుకుంటోందన్నారు. ఒమిక్రాన్ బిఎఫ్ 7 కోవిడ్ వేరియంట్ విస్తరిస్తున్న తరుణంలో జిల్లా వాసులు అప్రమత్తమై కరోనా వైరస్ ప్రబలకుండా అందరూ మాస్కులు ధరించి, భౌతిక దూరాన్ని పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు.


కలెక్టర్ హిమాన్షుశుక్లా


ఆకట్టుకుంటున్న బొకేలు


మండపేట ఎమ్ఎల్ఎ వేగుళ్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాంబాబు


మండపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వరప్రసాద్

న్యూ ఇయర్ హంగామా

మండపేట మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలకు సందడి షురూ అయింది. 2022కు గుడ్ బాయ్ చెప్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. రంగురంగుల ముగ్గులతో ఇళ్లను, కార్యాలయాలను అలంకరించుకోవడంతోపాటు ప్రముఖులకు శుభాకాంక్షలు తెలిపేందుకు పండ్లు, బొకేలు, కేకులు కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలతో స్థానిక కలువపువ్వు సెంటర్ కిక్కిరిసిపోయింది. స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణికి కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, సచివాలయ ఉద్యోగులు బొకే అందజేసి ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ గుండు రామతులసి తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న సర్పంచ్, ఎంపిడిఒ

గృహ నిర్మాణాల వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వ గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఒ కె.జాన్‌లింకన్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అన్నారు. చెముడు లంక ఎస్‌సి కాలనీలో పిఎంఎవై గ్రామీణ్ పథకం ద్వారా మంజూరైన నూతన గృహ నిర్మాణానికి శనివారం వారు శంకుస్థాపన చేశారు. హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ గ్రామానికి ప్రభుత్వం ద్వారా 18 గృహాలు పేదలకు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ పి.సత్యశ్రీనివాస్, కార్యదర్శి యు.రేణుక, వైసిపి గ్రామ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, దొండపాటి చంటి, అడబాల వీర్రాజు, నాగిరెడ్డి సత్యనారాయణ, దొండపాటి వెంకట్రామయ్య, దొండపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం గ్రామాల్లో నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎంవి.రామారావు, ఎంపిడిఒ నాతి బుజ్జి సిబ్బంది ఆదేశించారు హౌసింగ్ డే సందర్భంగా శనివారం నార్కెడ్ మిల్లిలో జగనన్న హౌసింగ్ కాలనీలో సర్పంచ్ పాల నాగేశ్వరావుతో కలిసి గృహ నిర్మాణ లబ్ధిదారుల తో సమావేశ నిర్వహించారు. లే అవుట్‌లో గృహాలు మంజూరై, ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వారు వెంటనే ప్రారంభించాలన్నారు. ఇప్పటికే రోడ్డు, కరెంటు, వాటర్ సదుపాయాలు కల్పించడం జరిగిందనీ తెలిపారు..ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఎఇ వెంకటరెడ్డి, ఎపిఎం అప్పలకొండ, కార్యదర్శి శ్రీనివాస్, విఆర్ఒ ఉదయ్, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు ఉన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - అమలాపురం


మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్

అమలాపపురం వెంకన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఛైర్‌పర్సన్ దూడల విరీతదేవి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, చుట్టూ క్యూలైన్లు, విద్యుత్ అలంకరణలు తదితర ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఉత్తర ద్వారా దర్శనానికి ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని,ఆలయంలో చామంతి పూలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. సుమారు 30వేల మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నామని, అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారని విరీతదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒ డి.సాయిబాబు, పాలకమండలి సభ్యులు యెండురి రాఘవ నాగేశ్వరరావు, నడింపల్లి వర్మ, ముంగర దేవి,ప్రసాద్, కాళే చంటి, సంసాని అబ్బు, కుసుమ మంగతాయారు, బరణికాన బాబు, పాండు పాల్గొన్నారు.

రాజోలు ఎంపిడిఒ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-రాజోలు


నిమ్మగడ్డ బాలాజీ, ఎంపిడిఒ

రాజోలు మండల ఎంపిడిఒగా నిమ్మగడ్డ బాలాజీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం బాలాజీ ఏలూరు జిల్లా డిపిఒగా పనిచేస్తూ రాజోలు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు రాజోలు ఎంపిడిఒ గా పనిచేసిన ఐఇ.కుమార్ పెదపూడి మండలం ఎఒగా బదిలీపై వెళ్లారు. నూతన ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించిన బాలాజీనీ రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, మండల ప్రజా పరిషత్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

యుటిఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

ప్రజాశక్తి - అమలాపురం


ఎన్నికైన దుర్గారావు, రమణ

అమలాపురం పట్టణ యుటిఎఫ్ అధ్యక్షునిగా దుర్గారావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్‌వి.రమణ ఎన్నికయ్యారు. స్థానిక యుటిఎఫ్ హోంలో శనివారం నిర్వహించిన యుటిఎఫ్ ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంటియు.సుబ్బా రావు వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జ్యోతిబసు పాల్గొన్నారు. యుటిఎఫ్ అమలా పురం పట్టణ శాఖ గౌరవ అధ్యక్షునిగా హరిబాబు, అసోసియేట్ అధ్యక్షునిగా గంగరాజు, మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా వెంకటలక్ష్మి, కోశాధికారిగా పరమేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్లుగా రమణ, దుర్గారావు, శిరోమణి, చంద్ర కళ, వెంకటేశ్వరరావు, ఆఫీస్ బేరర్లుగా రాజేశ్వరరావు, రాజేశ్వరి, నాగమణి, కుమారి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సత్యనా రాయణ, రామారావు, కామేశ్వరరావు, వెంకటేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని రాహుల్ రూరల్ డెవలప్మెంట్ గౌరవ అధ్యక్షులు ఆకుల రామకృష్ణ అన్నారు శనివారం మండలంలోని బొబ్బర్లంక గ్రామంలో మహిళలకు ఆయన చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సంఘ గౌరవ అధ్యక్షులు ఆకుల రామకష్ణ మాట్లాడుతూ ప్రతి మహిళ చదువుకుంటేనే దేశం అభివద్ధి చెందుతుందని అలాగే వారి కుటుంబం కూడా అధికంగానూ ముందుకు సాగుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరాలశక్తి సుబ్బలక్ష్మి వెంకన్న కుంచె సత్యనారాయణ సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - కొత్తపేట


క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న దృశ్యం

స్థానిక పాత రామాలయం వీధికి చెందిన చోడపనీడి సత్యనారాయణ నివాసం వద్ద క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపాలెం బేతేస్థ ప్రార్థనా మందిరం పాస్టర్ ఎన్.వి రావు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలిపారు.అనంతరం క్రిస్మస్ కేకు ను కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో బ్రదర్ ఎన్.అద్భుత్ రాజా, ఎన్.రక్షణ్ రాజా, సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

వర్మ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-రాజోలు


వృద్ధులకు దుప్పట్లు అందజేస్తున్న గాయత్రి

శివకోటకి చెందిన వైసిపి నాయకులు స్టూడియో వర్మ చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర వడ్డీలు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సైదు గాయత్రి అన్నారు. శనివారం వర్మ సమకూ ర్చిన దుప్పట్లను 200 మందికి వృద్ధులకు పంపిణీ చేశారు. గాయత్రి మాట్లాడుతూ వర్మ 20 ఏళ్లగా చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదరి జంపన బుజ్జిరాజు, వైసిపి నాయకులు కుంచే రమణారావు,మంగేన సింహాద్రి, సరేళ్ళ విజయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఏడిద-మోదుకూరు రోడ్డులో ఉన్న గొయ్యి

ప్రమాదకరంగా గొయ్యి

ప్రజాశక్తి - మండపేట

మండలంలో ఏడిద గ్రామం నుంచి ఆలమూరు మండలంలోని మోదుకూరు వెళ్లే రోడ్డులో మోదుకూరు వంతెన సమీపంలో రోడ్డు కుంగిపోయి గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు భవనాల శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని పలువురు విన్నవించారు.

ఖోఖో టోర్నీ ఏర్పాట్లపై విసి సమీక్ష

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో ఈనెల 9 నుండి 12వ తేదీ వరకు నాలుగురోజుల పాటు నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్-యూనివర్శిటీ ఖో-ఖో (మెన్) టోర్నమెంట్ నిర్వహణా ఏర్పాట్లపై శనివారం ఉపకులపతి జివిఆర్.ప్రసాద రాజు అధికారులతో సమీక్షించారు. యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ జి.శ్యామ్‌కుమార్ టోర్నమెంట్ నిర్వహణ, క్రీడాకారులకు కల్పిస్తున్న వసతులు తదితర ఏర్పాట్లపై అధికారులకు వివరించారు. ఉపకులపతి ప్రసాదరాజు మాట్లాడుతూ ఆల్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు), న్యూఢిల్లీ నేతత్వంలో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో ఈ టోర్న మెంట్‌ను విజయవంతంగా నిర్వహించాలన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు కమిటీల కన్వీనర్లతో పాటు సభ్యులను కూడా నియమించామన్నారు. కమిటీలకు అప్పగించిన బాధ్యతగా నిర్వహించాలన్నారు. కమిటీలకు ఛైర్మన్‌గా విసి ప్రసాదరాజు, వైస్ ఛైర్మన్ రెక్టార్ కెవి.రమణ, కోశాధికారిగా రిజిస్ట్రార్ ఎల్.సుమలత, కన్వీనర్‌గా డైరెక్టర్ అకడమిక్ ఆడిట్ %ఆ% యుజిఎస్‌పి ఇన్చార్జి డైరెక్టర్ సిహెచ్. సాయిబాబు, నిర్వహణా కార్యదర్శిగా యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్‌కుమార్‌లు వ్యవహరిస్తున్నట్లు రిజిస్ట్రార్ సుమలత తెలిపారు. సమావేశంలో ఓఎస్టి డి.కోటేశ్వరరావు, డైరెక్టర్లు, యుసిఇకె ప్రిన్సిపాల్, ప్రత్యేకాధికారులు, విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందుకుంటున్న విజేతలు

'నన్నయ' ఇంటర్ యూనివర్సిటీ క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ స్థానిక డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ (గ్రౌండ్)లో ఆదికవి నన్నయ ఇంటర్ యూనివర్సిటీ క్రీడాపోటీలను శనివారం ప్రారంభించారు. శనివారం జరిగిన ఖో ఖో ఈవెంట్‌లో కాకినాడ ఐడియల్ డిగ్రీకళాశాల జట్టు మొదటి స్థానం, రాజమహేంద్రవరం గవర్నమెంట్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల జట్టు ద్వితీయ స్థానం, ఏలూరు సిఆర్ రెడ్డి కళాశాల జట్టు మూడవ స్థానం సాధించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్ అండ్ పీజీ క్యాంపస్ ప్రిన్సిపాల్ కమల కుమారి, ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ ఖో ఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోమరి వీర రామచంద్ర మూర్తి, ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ప్రత్యూష జలగం, పిఠాపురం సూర్యరాయ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ మహమ్మద్ రాజీ, డైరెక్టర్ నూర్జహాన్ బేగం హాజరయ్యారు. యూనివర్సిటీ తరుపున స్పోర్ట్స్ బోర్డ్ నిర్వహణా కార్యదర్శిగా మొహమ్మద్ హబీబ్ బాషా, యూనివర్సిటీ అబ్జర్వర్‌గా ఎ.సత్యనారాయణ వ్యవహరించారు. పిఠాపురం సూర్యరాయ డిగ్రీ కళాశాల యాజమాన్యం కరెస్పాండంట్ మొహమ్మద్ చాంద్ బాషా అన్ని కళాశాల విద్యార్థులకు భోజన-వసతి కల్పిస్తూ క్రీడలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

లైంగిక వేధింపులపై విచారణ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జి. మేడపాడు జడ్‌పి హైస్కూల్ సోషల్ టీచర్ ఎస్.వెంకటరమణ ప్రవర్తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి శనివారం జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆర్‌జె. డేనియల్‌రాజు, బాలికా శిశు అభివృద్ధి అధికారి క్షేమాబాయిలు విచారణ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం జి.మేడపాడులో గడప గడపకు కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెద్దాపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబుకు జడ్‌పి పాఠశాల విద్యార్థిని తల్లి సోషల్ టీచర్ ప్రవర్తనపై ఫిర్యాదు చేయడంతో దానిపై ఆయన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు, డిఇఒకు ఫోన్‌ద్వారా సమాచారం ఇచ్చారు. ఈ మేరకు శనివారం పాఠశాలకు చేరుకున్న అధికారుల బృందం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి లిఖిత పూర్వకంగా సమాచారం సేకరించారు. కార్యక్రమంలో ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ఆరోపణలపై సామర్లకోట సీఐ కె.దుర్గా ప్రసాద్ పాఠశాల విద్యార్థుల నుండి సమాచారం సేకరించారు.

ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్

ప్రజాశక్తి - పెద్దపూడి

ప్రజలందరికి స్వచ్ఛమైన తాగునీరు. అందించాలనే లక్ష్యంతో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేస్తున్నామని ఎంఎల్‌ఎ డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి అన్నారు. మండలంలో శనివారం జలజీవన్ మిషన్ నిధులు రూ.29.54 లక్షలతో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, సంపరలో నాడు నేడు పథకంలో రూ.41.75 లక్షలతో పాఠశాల భవన నిర్మాణ పనులకు ఎంఎల్‌ఎ శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి తేతా తులసి, జడ్‌పిటిసి పేపకాయల వెంకటలక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, సంపర సర్పంచి అద్దంకి మాచరమ్మ, ఎంపిటిసి సభ్యుడు. ఆదినారాయణ, మండల వ్యవసాయ సంఘ మండలి చైర్మన్ నల్ల సాంబమూర్తి, స్టేట్ డైరెక్టర్ పేపకాయల సూర్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, గ్రామ కన్వీనర్ ఎలుగుబంటి వెంకన్న పాల్గొన్నారు.

పార్కుల నిర్మాణాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో రూ 1.40 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతిపాదించిన రెండు పార్కుల నిర్మాణానికి కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. స్థానిక ఆరావు దేవి ఆలయ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన 80 అడుగుల రహదారి వద్ద కార్పొరేటర్ రిశ్వారం చుట్టారు. రిజర్వు పోలీస్ లైన్, డీటీఎస్‌పీ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ఈ పార్కులను నిర్మించనున్నారు. కార్యక్రమంలో కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి కుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, ఎడిసిసిహెచ్ నాగ నరసింహారావు, కార్పొరేటర్లు వినీత పి.సత్య కుమారి, డిఇ సుబ్బారావు, సుంకర విద్యాసాగర్, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నగర పంచాయతీ అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి -ముమ్మిడివరం

ముమ్మిడివరం నగర పంచాయతీ అభివృద్ధే లక్ష్యమని ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. నగర పంచాయతీ 2023- 24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.



ఎంఎల్‌ఎ సతీష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఎ సతీష్‌కుమార్, ఎంపీ చింతా అనురాధ హాజరయ్యారు. ఎంఎల్‌ఎ సతీష్ కుమార్ మాట్లాడుతూ నగర పంచాయతీలో డ్రెయిన్ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు, అలాగే టౌన్ ప్లానింగ్ విషయంలో ఎవరూ రాజీ పడొద్దు అని నిబంధనలు ప్రకారమే జరగాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ భవన్ కు రూ.50 లక్షలు నిధులు మంజూరు చేయించామన్నారు. ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అధికార ప్రతిపక్ష నాయకులు సమష్టిగా సహకరిస్తే చక్కటి మంచి పరిణామం అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీకి అభివృద్ధికి రూ.20 లక్షలు నిధులు మంజూరు చేశామన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కు మరొక రూ.20 లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చారు. అంతకు ముందు కౌన్సిల్ సమావేశంలో 2023- 24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రతులు సభలో చదివి వినిపించారు. అనంతరం ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్‌లను నగర పంచాయతీ తరఫున ఘనంగా సన్మానించారు. సమావేశంలో నగర పంచాయతీ కమిషనర్ లోవరాజు, వివిధ అధికారులు పాల్గొన్నారు.

మంచుతో ప్రయాణికుల అవస్థలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వంద లంకలో ని గ్రామాల్లో శనివారం మంచి దుప్పటి కమ్మేసింది. దీంతో ఉదయం 11 గంటల వరకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రైతులు తమ పండించిన పంటలను రావులపాలెం మార్కెట్ కు తరలించేందుకు అవస్థలు ఎదుర్కొన్నారు. అలాగే వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులు మంచు కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.


మంచులోని ప్రయాణిస్తున్న వాహనదారులు

గోదారి గలగలలు

పెన్షన్... టెన్షన్..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

అందరూ నూతన సంవత్సర వేడుకల్లో సంతోషంగా ఉండగా సామాజిక పింఛన్లు అందుకుంటున్న లబ్ధిదారులు మాత్రం విషణ్ణవదనాలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్నారు. పెన్షన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న టెన్షనే దీనికి కారణం. ఒక పక్క జనవరి నుంచి పింఛన్లను పెంచుతున్నామంటూ ప్రకటించిన ప్రభుత్వం.. మరో పక్క నిబంధనల పేరుతో లబ్ధిదారులను తగ్గించే కుట్ర పన్నుతోంది. ఇప్పటికే కొంత మంది లబ్ధిదారులకు నోటీసులు అందించింది. అందులో సవాలక్ష నిబంధనలు పెట్టింది. వాటికి సంబంధించిన పత్రాలు సచివాలయంలో అందిస్తే అర్హత బట్టి పింఛను యథావిధిగా మంజూరు చేస్తామని అధికారులు చెబుతున్నారు. కాని అధికారుల మాటలు ఎంతవరకూ నమ్మాలో కూడా తెలియని పరిస్థితి పింఛను దారుల్లో నెలకొంది. పింఛన్లను యథావిధిగా కొనసాగించాలంటూ సిపిఎం ఆది నుంచి కోరుతూనే ఉంది. ఈ మేరకు లబ్ధిదారులతో కలిసి ఆందోళనలు సైతం నిర్వహించింది. అధికారులకు వినతిపత్రాలు అందజేసింది. ఇదే సమయంలో వామపక్షేతర మిగిలిన పార్టీలు ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాయి. సామాజిక పింఛన్ల తొలగింపు అధికార వైసిపి నాయకుల్లో గుబులు పుట్టిస్తోంది. గడపగడపకూ మన ప్రభుత్వంలో పాల్గొంటున్న ఆ పార్టీ నాయకులకు ఇప్పటివరకే పింఛన్ల సెగ తాకుతుంది. రానున్న రోజుల్లో ఈ సెగ మరింత ఎక్కువగా తగిలే అవకాశమూ లేకపోలేదు. దీంతో అధికార పార్టీ నాయకుల్లోనూ పింఛన్ల తొలగింపుపై వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఇప్పటికే కొంత మంది ఐదో విడత అధిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పింఛన్ల పెంపు పథకాన్ని ప్రారంభించేందుకు ఈ నెల 3న రాజమహేంద్రవరానికి సిఎం జగన్ రానున్నారు. దీన్ని విజయవంతం చేసేందుకు పోలీస్ శ్రేణులు కష్టపడుతున్నారు. ఈ సభలో పింఛన్ల రద్దుపై ఏదైనా ప్రకటన చేస్తారేమోనని ఆశతో లబ్ధిదారులు ఉన్నారు.

ఉద్యోగ, కార్మికుల సూతనోత్సాహం

సిఐటియు జిల్లా మహాసభల విజయవంతంతో ఉద్యోగ, కార్మికుల్లో నూతనోత్సాహం కనబడుతోంది. ఇప్పటికే కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లా మహాసభలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీలు ఏర్పడ్డాయి. వీరందరూ రాష్ట్ర మహాసభ విజయవంతం కోసం ప్రణాళికతో నిమగ్నమయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లాలో జరగబోయే రాష్ట్ర మహాసభకు వేలాదిగా తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర మహాసభ నేపథ్యంలో శ్రీకాకుళంలో మొదలైన కార్మిక చైతన్య యాత్ర ఇప్పటికే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించింది. ఈ యాత్రకు ఉద్యోగులు, కార్మికులు బ్రహ్మరథం పడుతున్నారు. యాత్రలో భాగస్వాములై ముందుకు కదులుతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాటి సాధించుకున్న చట్టాలను కోడ్‌లు మార్చిన విషయం విధితమే. దీంతో ఉద్యోగ, కార్మిక వర్గం తీవ్ర ఆందోళనవ్యక్తం చేస్తోంది. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తామని ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా బుట్టదాఖలు చేశారు. పోలీసుల నిర్బంధాలతో ఉద్యోగ, కార్మిక ఆందోళనలను అణగదొక్కేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు ప్రభుత్వాల విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టేందుకు వర్కింగ్ క్లాస్ సిద్ధమవుతోంది.

తుని టిడిపిలో కలకలం

తుని తెలుగుదేశం పార్టీలో కలకలం మొదలైంది. కొవ్వూరు, నిడదవోలు, రాజమహేంద్రవరంలో నెలకొన్న వర్గపోరుపై అధినేత చంద్రబాబు పూటుగా స్పందించిన విషయం విధితమే. అయితే తాజాగా తునిలో ఒంటిమామిడి, కోటనందూరులో ఆ పార్టీ నిర్వహించిన సమావేశాలు చర్చనీయాంశమవుతున్నాయి. యనమల కుమార్తె రాజకీయ ఆరంగేటం చేస్తారంటూ వచ్చిన వార్తలతో అక్కడ రాజకీయ వేడెక్కింది. దీంతో అక్కడ యనమల సోదరుల మధ్య అగాధం ఏర్పడిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే అక్కడ టిడిపి రెండు గ్రూపులుగా విడిపోయింది. ఎన్నికల వేళ టిడిపిలో వర్గపోరు పార్టీకే చేటు అని సీనియర్లు తలలు పట్టుకుంటున్నారు. అయితే ఎవరు పోటీ చేసినా ఇక్కడ గెలుపు వైసిపిదే అంటూ అధికార పార్టీ నాయకులు దీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో యనమల కుటుంబాన్ని మినహాయించి వేరేవారికైనా సీటి ఇచ్చే యోచనలో అధిష్టానం ఉందని గుసగుసలు సైతం ఇక్కడ వినిపిస్తున్నాయి. అయితే ఈ మొత్తం పరిణామాలు క్షేత్రస్థాయిలో కేడర్‌ను మరింత అయోమయానికి గురి చేస్తున్నాయి.

సంక్షిప్త వార్తలు

నేరాలు ఘోరాలు

యువకుడు ఆత్మహత్యా యత్నం

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

వాకతిప్ప గ్రామానికి చెందిన గొనెల శాంతి స్వరూప్ శనివారం సాయంత్రం గడ్డి మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శాంతి స్వరూప్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గుమస్తాగా పనిచేస్తున్నాడు. కార్యదర్శి రమణ మండలంవాడని, కొండవరం గ్రామానికి చెందిన చెలిశాని జగదీష్‌తోగొడవ పడడంతోపాటు పోలాల మధ్యలోకి వెళ్లి తీవ్ర మనస్తాపానికి గురయ్యాననై గడ్డి మందు తాగుతూ స్నేహితులతో వీడియో కాల్‌లో చెప్పి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, స్నేహితులు 108లో కాకినాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.

పలు దుకాణాల్లో చోరీలు

ప్రజాశక్తి - రౌతులపూడి


రౌతులపూడిలో శుక్రవారం రాత్రి పలు దుకాణాలలో చోరీ జరిగింది. శ్రీకృష్ణుడి ఆలయం వద్ద ఓ పాన్‌షాపులో, సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న దుకాణం వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దుకాణంలోనూ, గిడగం వద్ద రహదారి వద్ద ఉన్న దుకాణంలోనూ చోరీలు జరిగాయి. శనివారం కోటనందూరు, అన్నవరం పోలీసులు పోలీస్ పాల్గొని దుకాణాలను పరిశీలించి, సిసి ఫుటేజ్‌లో చోరీకి పాల్పడిన వ్యక్తి వివరాలను సేకరించారు.

ప్రజల పక్షాన పోరాడే పత్రిక 'ప్రజాశక్తి'


నగరంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపి అనురాధ, ఎంఎల్‌ఎ చిట్టిబాబు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రజల పక్షాన పోరాడే పత్రిక ప్రజాశక్తి అని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ప్రజాశక్తి 2023 క్యాలెండర్ ఆవిష్కరణల్లో వారు పాల్గొని మాట్లాడారు. విలువలతో కూడిన వార్తలు ఇవ్వడంలో ప్రజాశక్తి ముందుంటుందని కొనియాడారు.


చింతలమోరిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు


జొన్నాడలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి


నిడదవోలులో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్‌చైర్మన్, కౌన్సిలర్లు

మామిడికుదురు : ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజల పక్షాన పోరాడే పత్రిక ప్రజాశక్తి అని అమలాపురం ఎంపి చింతా అనురాధ, పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు కొనియాడారు. మండలంలోని నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. సమస్యలపై మంచి కథనాలను ప్రచురించి చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలబడి ప్రజాశక్తి పని చేస్తుందన్నారు. ప్రజాశక్తి క్యాలెండర్ అత్యంత నాణ్యంగా తీసుకొచ్చారని తెలిపారు. క్యాలెండర్‌ను తమతో ఆవిష్కరింపడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయమని ఎంఎల్‌ఎ తనయుడు కొండేటి వికాస్ పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్కా కన్యవేణి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ కమ్మల సత్యనాథ్, ఎంపిపిలు కుసుమ వనజకుమారి, దొమ్మేటి వెంకటేశ్వరరావు, నగరం పిఎసిఎస్ చైర్మన్ కె.అర్జున, యువిఎస్.సత్యనారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి.వరలక్ష్మి, నాయకులు రాము, చిన్నబాబు, సర్పంచ్‌లు, ప్రజాశక్తి సిబ్బంది, వివేకర్లు కె.ప్రకాష్, వై.వెంకటేశ్వరరావు, జి.శ్రీనివాస రావు, ఎ.నాగరాజు, అధికారులు పాల్గొన్నారు.

నిడదవోలు : విలువలతో కూడిన పత్రిక ప్రజాశక్తి దినపత్రిక అని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజాశక్తి-2023 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ యలగడ బాలరాజు మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాశక్తి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, పువ్వుల రతీదేవి, కామిశెట్టి వెంకటసత్యనారాయణ, గోపిరెడ్డి శ్రీనివాస్, ఉసురుమర్తి జానులాలు, దాకే అనిల్, కొత్తపల్లి సుప్రియ, మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాశక్తి ఏజెంట్ దిద్ద శ్రీను, విలేకరి ఎల్లే రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు : ఉన్నత విలువలకు కట్టుబడి ఉన్న పత్రిక ప్రజాశక్తి అని రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాద రావు అన్నారు. శుక్రవారం మలికిపురం మండలం చింతలమోరిలో ప్రజాశక్తి 2023 నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజాశక్తి పత్రిక ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతూ ఆదరాభిమానాలను పొందిందన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

ఆలమూరు : అనునిత్యం పేదల పక్షాన పోరాడుతూ, పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాశక్తి దినపత్రిక పేదల పక్షపాతి అని, ఇది అందరికీ ఆదర్శనీయమని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని జొన్నాడ క్రైస్తవ క్షేత్రం కల్యాణ మండపంలో ప్రజాశక్తి 2023 క్యాలెండర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తున్న ప్రజాశక్తి సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జడ్‌పిటిసి సభ్యులు తోరాటి సీతా మహాలక్ష్మి, సర్పంచులు వనం చిన్నవతి జార్జిబాబు, గుణ్ణం రాంబాబు, ఎంపిడిఒ జాన్ లింకన్, తహశీల్దార్ లక్ష్మీపతి, ప్రజాశక్తి సిబ్బంది, విలేకర్లు కె.ప్రకాష్, గనిరాజు, బాబులు, ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

దావా సమన్లు

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

O.S. No. 280/2021

Between:
కర్రి గోపాలకృష్ణారెడ్డి ...వాది

మరియు

1) జొన్నలగడ్డ వీరవెంకట శ్రీసత్యవేణి
2) గొర్రె శ్రీకృష్ణ ...ప్రతివాద్లు

2వ ప్రతివాది:
గొర్రె శ్రీకృష్ణ,
D/o. (లేట్) గొర్రె సుబ్రహ్మణ్యశాస్త్రి, R/o. డో.నెం. 10-132, శివాలయం వీధి, కొత్తపేటమండి, ముక్తేశ్వరం (గ్రామం), అయినవిల్లి మండలం, అమలాపురం JCJC.

పై నెంబరు దావాలో శ్రీ కర్రి వారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 05-01-2023 తేదీన పై కోర్టు నందు ఉదయం గం. 10-30 నిలకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల కోర్టువారికి తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కోటిపల్లి లోవరాజు
జె. మల్లేశ్వరరావు, అడ్వకేట్స్
రామచంద్రపురం
ది. 30-12-2022 రామచంద్రపురం. సెల్: 9848950994

లింక్ దస్తావేజులు పోయినవి

నా క్షయంటు రాజమండ్రి అన్నపూర్ణమ్మపేట, డో.నెం. 44-14-44 కాపురస్తులు పూడి నాగేశ్వరరావు గారి భార్య పూడి వెల్లయమ్మ ది. 6-10-2020వ తేదీన నా క్షయంటు ఒరిజినల్ దస్తావేజు 676/1997 పోయినది. అందుకు నా క్షయంటు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ ఇవ్వగా 9-6-2021వ తేదీన పోలీసు వారు దొరకలేదని నాన్ ట్రేస్ సర్టిఫికెట్ ఇచ్చియున్నారు. 6-10-2020వ తేదీన నా క్షయంటు ఒరిజినల్‌తో పాటు దాని యొక్క లింకు దస్తావేజులు కూడా పోయినవి. సదరు లింకు దస్తావేజు నెంబరు 1769/1995 నెంబరు గల లింకు దస్తావేజు పోయినది. నా క్షయంటు చూసుకొని యుండలేదు. కనుక ఎవరికైనా దొరికిన యెడల నా క్షయంటుకు గాని, నాకు గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాను.

దోకల శ్రీనివాసరావు, అడ్వకేటు
దానవాయిపేట, రాజమండ్రి
సెల్: 8639919162

27 నుండి లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి - కాకినాడ

నారా లోకేష్ యువకులను ప్రత్యక్షంగా కలిసేందుకు ఈ నెల 27న పాదయాత్ర ప్రారంభిస్తున్నారని కాకినాడసిటీ మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు టిడిపి కార్యాలయంలో విలేకరులకు తెలియజేశారు. ఐటీ రంగం బలోపేతానికి ఉమ్మడి రాష్ట్రంలో నాటి టిడిపి ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు యువత వెళ్లకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని రంగాలు దీలా పడ్డాయి న్నారు. అందులో యువత ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. ప్రతి నియోజకవర్గంలో యువతను మేల్కొలిపేందుకు యువగళం పేరుతో నారా లోకేష్ 4వేల కిలోమీటర్లు, 400రోజులు రాష్ట్రంలో పాదయాత్ర చేస్తారన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు బహిరంగ సభ పెడితే చోటు చేసుకున్న సంఘటన బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డా.చప్పిడి వెంకటేశ్వరరావు, నసింపదేవర విశ్వనాద్, కకడపల్లి చలపతి రావు, పిల్లి దాస్ కొబ్బరిశెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టిడిపి శ్రేణులు

యువగళంతో టిడిపి మరింత బలోపేతం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

యువగళంతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుంది అని టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు అన్నారు. ఈ మేరకు ఆయన ప్రత్తిపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద యువగళం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ యువగళం పేరుతో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 నుండి నిర్వహించ నున్న పాదయాత్రకు సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు.

నోటీసు

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

I.A. 599/2021; O.S. 280/2021

Between:
కర్రి గోపాలకృష్ణారెడ్డి ...పిటీషనర్ / వాది

మరియు

1) జొన్నలగడ్డ వీరవెంకట శ్రీసత్యవేణి
2) గొర్రె శ్రీకృష్ణ ...రెస్పాండెంట్స్ / ప్రతివాద్లు

2వ రెస్పాండెంట్ / 2వ ప్రతివాది:
గొర్రె శ్రీకృష్ణ, D/o. (లేట్) గొర్రె సుబ్రహ్మణ్యశాస్త్రి, R/o. డో.నెం. 10-132, శివాలయం వీధి, కొత్తపేటమండి, ముక్తేశ్వరం (గ్రామం), అయినవిల్లి మండలం, అమలాపురం JCJC.

పై దావా గ్రంథంలో పిటీషనర్ గారు దాఖలు చేసియున్న I.A. 599/2021లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ది. 05-01-2023 తేదీన పై కోర్టు నందు ఉదయం గం. 10-30 నిలకు మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల కోర్టువారికి తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కోటిపల్లి లోవరాజు
జె. మల్లేశ్వరరావు, అడ్వకేట్స్
రామచంద్రపురం
ది. 30-12-2022 రామచంద్రపురం. సెల్: 9848950994

పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి

ప్రజాశక్తి - అమలాపురం

ఎపిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు.


మాట్లాడుతున్న రుద్రరాజు

ఆయన పిసిసి అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత తొలి సమావేశం వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అధ్యక్షతన అమలాపురం షాదీఖానాలో శనివారం నిర్వహించారు. అనంతరం రుద్రరాజును ఘనంగా సత్కరించారు. పిసిసి నాయకులు జంగా గౌతమ్, క్రైస్ట్ ఫర్ లింక్ ,సుంకర పద్మశ్రీ, కెబిఆర్.నాయుడు, రుత్తల శ్రీ రామ మూర్తి,నాగ మధు యాదవ్ బత్తుల సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

యువగళం విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-రాజోలు

నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈ నెల 27న చేపట్టనున్న యువగళం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకట రమణ పిలుపునిచ్చారు. శనివారం రాజోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమణ మాట్లాడుతూ వైసిపి అధికారం చేపట్టాక రాష్ట్రంలో అన్ని వర్గాలు నిర్వీర్యమయ్యాయన్నారు.

కందుకూరు ఘటన దురదృష్టకరం

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

నెల్లూరు జిల్లా కందుకూరులో టిడిపి అధినేత చంద్రబాబు ఇటీవల నిర్వహించిన బహిరంగ సభలో జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ఆ పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. కందుకూరులో జరిగిన సంఘటనపై ధర్మపాల్ మాట్లాడారు. ప్రజలు ప్రస్తుత ప్రభుత్వ పాలన పోవాలని, మళ్లీ చంద్రబాబు రావాలని ఆలోచనలో వారి బాధలు వినడానికి ఆయన ఆ ప్రాంతానికి వచ్చారన్నారు. ఆ ఆనందంతో అభిమానులు అధిక సంఖ్యలో రావడంతో అనుకోకుండా కందుకూరులో ఆసంఘటన జరిగిందన్నారు. దాన్ని రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు.


కేక్ కట్ చేస్తున్న నారాయణమూర్తి సోదరులు, అభిమానులు

ఘనంగా ఆర్.నారాయణమూర్తి పుట్టిన రోజు

ప్రజాశక్తి - రౌతులపూడి

సినీ నటుడు దర్శకనిర్మాత ఆర్ నారాయణ మూర్తి పుట్టినరోజు వేడుకలను ఆయన స్వగ్రామమైన మల్లంపేటలో ఆయన కుటుంబ సభ్యులు అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు అలాగే పేదలకు దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో ఆయన సోదరులు రెడ్డి బుల్లి అబ్బాయి, రామకృష్ణ, అభిమానులు పాలువరి తాతాజీ.కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

'శృంగార వల్లభుని'కి రూ 1.7లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలోని శ్రీశృంగార వల్లభ స్వామి ఆలయాన్ని అధిక సంఖ్యలో యాత్రికులు దర్శించుకున్నారని ఆలయ ఇఒ. పులి నారాయణ మూర్తి తెలిపారు. శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ 1,30,300, అన్నదానం విరాళాల ద్వారా రూ 44,136 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు దేవస్థానం తరుపున ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ అర్చకులు, ప్రజా ప్రతినిధులు కంచే బుచ్చిరాజు, కర్రి జగదీష్‌స్వర్ణంద్ సేవకులు,గ్రామస్తులు, సిబ్బంది కృష్ణ, మోహన్ రావు సత్యనారాయణ, అంజనీ కుమార్ సేవలందించారన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తను నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపక్కన వేస్తే ఆదా వాహనాలు సీజ్ చేస్తామని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నర్సింహారావు హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక 9వ డివిజన్ దుమ్ములపేట సమీపంలోని కూరల మార్కెట్‌లో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. సమీపంలోని రోడ్ల పక్కన భవన నిర్మాణ వ్యర్థాలు, ఇతర చెత్తను తీసుకొచ్చి వేయడాన్ని గుర్తించారు. ఇకపై సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని, ఇష్టానుసారం వ్యర్థాలను రోడ్ల పక్కన పడవేసే లారీలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల సీజ్ చేయడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఆయన వెంట శానిటరీ సూపర్ వైజర్ జిలానీ, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

దావా సమన్లు

మహారాజశ్రీ రామచంద్రపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

O.S. No. 61/2020

Between:
చింతా సూర్యనారాయణ రెడ్డి ...వాది

మరియు

రాయుడు వెంకట నారాయణ ...ప్రతివాది

ప్రతివాది:
రాయుడు వెంకట నారాయణ, S/o. సత్యం R/o. డో.నెం. 3-113, కొత్త కాలనీ, వెదురుపాక (గ్రామం), రాయవరం మండలం తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి JCJC.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 03-01-2023 తేదీన పై కోర్టు నందు ఉదయం గం. 10-30 నిలకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల కోర్టువారికి తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కోటిపల్లి లోవరాజు
జె. మల్లేశ్వరరావు, అడ్వకేట్స్
రామచంద్రపురం
ది. 30-12-2022 రామచంద్రపురం. సెల్: 9848950994

కోర్టు ప్రకటన

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A.No. 110/2022
E.P.No. 48/2016
O.S.No. 57/2005

Between:
1) Sri Pamu Anasuya (Died)
2) Sri Pamu Ramana Raju, S/o. Prasada Rao, Hindu, Age 59, Plot No. 302, Vietla Towers, Opp. Visaka Eye Hospital, Pada Waltair, Visakhapatnam.
3) Sri Pamu Veerraju, S/o. -do-, Age 25, -do-
4) Sri Pamu Satya Sri, W/o. Bonda Radha Krishna, Age 53, -do-
5) Sri Pamu Padmalatha, D/o. Prasada Rao, Age 57, -do-

...Petitioner /D.H.R's
VS

1) Sri Mellam Bala Krishna, S/o. Narayudu, Hindu, Age 60, Cultivation, Ramalayam Peta, Yadurlanka (V), I.Polavaram Mandal, Dr.B.R.Ambedkar Konaseema Dist.
2) Sri Pamu Sasi Devi (Died)
3) Sri Pamu Vijaya Kumar (Died)
4) Sri Pamu Vijaya Sri, W/o. Vijaya Kumar, Hindu, Age 49 Years, House Wife, D.No. 9-11-2/3, Chidilapura Gandhi Nagar, Kakinada, kakinada Dist.
5) Pamu Sravya Sri, D/o. Vijaya Kumar, Age 23, Student, -do-
6) Pamu Avinash, S/o.Vijaya Kumar, Age 21, -do-

...J.D.R's 1to3 / Proposed Parties 4 to 6

పై నెంబరు పిటీషనులో 4 టు 6 రెస్పాండెంట్లను చనిపోయిన 3వ రెస్పాండెంటుకు వారసులుగా చేర్చుచునిమిత్తం దాఖలు చేసిన పిటీషనులో 4 టు 6 రెస్పాండెంట్లకు నోటీసులు పేపరు ప్రకటన ద్వారా అమలకు ది.04-01-2023 సంగం తేదీన వాయిదా అయి ఉన్నది. కావున సదరు 4 టు 6 రెస్పాండెంట్లు వాయిదాకు ఉదయం గం 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియ పర్చవలెను. లేని ఎడల 4 టు 6 రెస్పాండెంట్ల పరోక్షంగా తీర్మానించబడును.

వంక రామకృష్ణ విద్యా శంకరం
అమలాపురం, పిటీషనరు తరుపు అడ్వకేట్,
31-12-2022. అమలాపురం.